# సౌఖ్యం

ఎమ్.హారా

**తలుపు తెరిచిన నరరూప రాక్షసుణ్ణి చూడగానే భయంతో వణికిపోయాడు కోనారావు. నల్లగా, పొడుగ్గా వున్న పర్వతరావు పళ్ళుమాత్రం పచ్చగా వున్నాయి. కళ్ళు ఎరుపు జుట్టు తెలుపు, ఖరీదయిన దుస్తులు, ఎనిమిది వేళ్ళకి ఉంగరాలు....ఎవరు కావాలి? గర్జించినట్లు ప్రశ్నించాడు.**

"హలో.... కోనారావు స్పీకింగ్"

"నమస్కారమండీ.... నాపేరు నిర్మల. తెలుగు కాంతి పత్రికలో మీరు రాసిన 'స్నేహం' కథ చదివాను చాలా బాగుంది. మిమ్మల్ని అభినందించాలని."

ఆమె మాటలు కోనారావుకి వినబడటంలేదు. ఏదో తెలీని ఆతిశయంతో ఆనందంతో. ఆశ్చర్యంతో. అతని ముఖకవళికలు మారుతున్నాయి.

అతను రాసిన 'స్నేహం' కథకి తెలుగు కాంతి పత్రిక ప్రథమ బహుమతి యిచ్చింది. అతని ఫోటోనీ జీవితవివరాల్ని ప్రచురించింది.

తన ఉద్యోగపు వివరాలు తెలుసుకుని ఫోన్ చేసి అభినందిస్తున్న ఆమె చొరవకి అతని నోటమాట రావడంలేదు ఆనందంతో వుక్కిరిబిక్కిరవుతున్నాడు

"హలో.... హలో.... ఆఫీసు పనిలో బిజీగా వున్నారా? మిమ్మల్ని డిస్టర్బ్ చేసినందుకు క్షమించండి"

"నో... నో.... నేనేం బిజీగా లేను డెడ్ రొటీన్ ఆఫీసువర్క్. అందులో యిప్పుడు లంగ్‌టైం మీ అభిమానానికి కృతజ్ఞుణ్ణి. యింతకీ నా కథలో మీకంతగా నచ్చినఅంశం ఏమిటో తెలుసుకోవచ్చా?" అంటూ రిసీవర్ గట్టిగా పట్టుకుని సంభాషణ పొడిగించాడు కోనారావు

"మీరు కథ చెప్పే విధానం నాకు బాగా నచ్చింది వివాహితులైన స్త్రీ పురుషుల మధ్య స్నేహం శరీరాకర్షణకి ఏ విధంగా దారితీస్తుందో చాలా లౌక్యంగా వివరించారు. అసలు కథిలేను కుతూహలం కలిగించే కథనం వుంది మీరేం అనుకోనంటే నాదో ఓన్న సందేహం"

"అడగండి. సందేహం దేనికి?"

"అబ్బే ఏంలేదు.... ఆ కథ మీ స్వానుభవమా?"

"అ... నో....నో,...కాదు....కాదు....ఆ కథ కేవలం కల్పితం. నా ఊహ. అంతే. దట్సాల్" అభిమాన పాఠకురాలి నిర్మొహమాట సూటిప్రశ్నకి తడబడుతూ సమాధానమిచ్చాడు కోనారావు

"రచయితలు తమ చుటూ వున్న పరిసరాలకీ. పరిస్థితులకీ ప్రభావితులై రచనలు చేస్తారనీ. రేఖామాత్రంగా రచయిత తన ప్రతీ రచనలో కనబడతాడని మావారు అంటూ వుంటారు. ఆయన కూడా మీ కథ చదివారు.

"వాట్.... మీవారు తెలుగు కథలు చదువుతారా!"

"వైనాట్.... ఎందుకు చదవకూడదు? అదేమైనా నేరమా"

"తెలుగు పత్రికలు ఆడవాళ్ళకే పరిమితమైనవనీ. ఇంగ్లీషు పత్రికలు చదవడం సోషల్ స్టేటస్‌కి సింబల్‌గా చాలా మంది భావిస్తారు"

"అదోరకం హైపోక్రసీ తెలుగు సాహిత్యాన్నీ. సినిమాని అంటరానిదానిగా చూస్తూ ఇంగ్లీషునీ హిందీని కౌగిలించుకుంటారు ఎవరిపిచ్చి వాళ్ళకానందం. యింతకీ నాప్రశ్నకి సమాధానం చెప్పలేదు-"

"నేనిందాకే చెప్పాను ఆ కథ కల్పితం"

"నేను నమ్మను నాకు తెలుసులెండి ఈ కథ యదార్థమంటే రేపు మీ శ్రీమతికి సంజాయిషీ చెప్పుకోవాలి అంతేనా" అంటూ అమాయకంగా ప్రశ్నిస్తూ. మర్మగర్భంగా నవ్వుతున్న నిర్మల నవ్వు అతని చెవిని తాకింది

"మా శ్రీమతి పుకార్లని నమ్మేంత పాదధూళికాలం నాటి మనిషికాదు"

"అయితే మీ శ్రీమతి గార్ని ఓసారి చూడాలి వారు అందంగా వుంటారా?"

"మీరే చూస్తారుగా. నేను చెప్పడందేనికి?"

"మీ నోటి మీదుగా వింటే అదో ఆనందం"

"మా ఆవిడ చాలా అందంగా వుంటుంది. ఆవిడ్ని చూడడానికి నా రెండు కళ్లు చాలవు అందుకే పదిమంది కళ్ళల్లో పడాలని తెగతాపత్రయపడుతుంది"

"అంటే-" మాటని సాగతీసి గబుక్కున ఫోన్ పెట్టేసింది నిర్మల ఆమె ధోరణికి కోనారావు ఆలోచనలు వేడెక్కుతున్నాయి

* * * *


మర్నాడు సరిగ్గా పొంటిగంటకి ఫోన్ మ్రోగింది

రిసీవర్ అందుకున్నాడు హెడ్‌క్లర్క్ కోనారావు

"నమస్కారమండీ-" మృదుమధురంగా అంది నిర్మల

"నమస్కారం....నిన్న అంత అర్జెంట్‌గా చెప్పచేయకుండా ఫోన్ పెట్టేశారేం"

"కాలింగ్‌బెల్ మ్రోగింది మా శ్రీవారు




వచ్చారేమోనని కంగారులో ఫోను పెట్టేశాను. సారీ, అయినా ఆఫీసులో మీకున్నంత తీరిక నాకెక్కడ వుంది?"

"ఆఫీసులో నాకు పనిలేదనేగా మీరనేది. మీరొకసారి మా ఆఫీసుకి వస్తే తెలుస్తుంది వూపిరి సలపని పనులు .. అర్జంట్ ఫైల్స్"

"కథలు చెప్పకండి మీ ఆఫీసు కధలు మా ఫ్రెండ్ చెబుతూనే వుంటుంది"

"మచ్చుకి ఓ కధ చెప్పండి వింటాను".

"ఈ లోకంలో పుణ్యం చేసుకున్నవాళ్ళు ఎక్కడికి వెళ్తారు"

"నేరుగా స్వర్గలోకానికి"

"కరక్టు కాని పుణ్యాత్ముల్లో కూడా కొంత మంది మహామహా గొప్పగొప్ప పుణ్యాత్ములు వుంటారు. వారికి స్వర్గలోక సుఖాలు సరిపోవు వాళ్ళుచేసిన పుణ్యాలు అంత గొప్పవి. స్వర్గలో కానికి మించిన సుఖసౌఖ్యాలు వాళ్ళకి లభించాలి. అందుకే భగవంతుడు ఈలోకంలో ఆఫీసులనే వాటిని సృష్టించి ఆ గొప్పగొప్ప పుణ్యాత్ముల్ని గుమాస్తాలుగా హెడ్‌క్లర్కుల్లా, మేనేజర్స్‌గా నియమించాడు. వాళ్లు ఆడింద ఆట పాడింది పాట" అంటూ పకపకా నవ్వింది నిశ్చల.

"ఈ దేశంలోని ఆఫీసులమీద మీకు చాలా తేలికైన అభిప్రాయం ఉంది. యింతకీ మీరేం చదువుకున్నారు"

"ఎందుకు? దేనికోసం"

వూరికినే

"వూరికినే.... వు బు సు పో క చదువుకునే ఆర్థికస్తోమత మాకు లేదు. మా పుట్టింటి వారు చాలా బీదవారు. చదువు ఎందుకు? దేని కోసం? ఇదేం ఉద్యోగం చేస్తుందా? వూళ్ళు ఏలుతుందా అంటూ ఇంటర్‌తో చదువుకి స్వస్తి పలికించి పెళ్ళిచేశారు. నయాపైస కట్నం యివ్వలేదు. పైగా పెళ్ళి ఖర్చంతా మా వారే పెట్టుకున్నారు"

"మీ శ్రీవారు ఏం చేస్తూ వుంటారు"

"మీకా విషయాలు చెప్పలేదుకదూ.... మా వారి పేరు పర్వతరావుగారు ఆగర్భ శ్రీమంతులు వ్యాపారాలు చేస్తున్నారు"

"మీరు చాలా అదృష్టవంతులు"

"ఎందుకని"

"పర్వతరావుగారు మిమ్మల్ని ఏరికోరి చేసుకున్నారు పైగా ధనవంతులు మీరడగకుండానే మీకు కావలసిన నగలు చీరెలు. కారులు. కుక్కలు. ఆఖరికి కొండమీది కోతినైనా తెచ్చి యిస్తారు ఈ రోజుల్లో ఆడదానికి అంతకి మినహాయింకేం కావాలి"

"ఆయన యివ్వగలిగినదీ. ఆయన దగ్గర వున్నది డబ్బేగా అదే పుష్కలంగా యిస్తూ వుంటారు" అంది వ్యంగ్యంగా

"అంటే"-కోనారావు కనుబొమలు ముడివడనాయి అంతలో మేనేజర్ పిలిచేసరికి ఫోన్ పెట్టేశాడు.

* * *

మధ్యాహ్నం సరిగ్గా వొంటిగంటకి ఫోన్ చేసింది విశ్వల" ఏమిటండీ... నిన్ననస్తున్నా ....వస్తున్నా అంటూ ఫోన్ పెట్టేశారు"

"మా మేనేజర్ పీనుగ పిలిచాడు. అందుకే హఠాత్తుగా ఫోన్ పెట్టేశాను ఏమిటండీ విశేషాలు-" గత రోజు సంభాషణ మనసులో గుచ్చుకుంటున్నా మామూలు ధోరణిలో ప్రశ్నించాడు కోనారావు

"ఏముంది.... మామూలే ... దేశం క్షేమంగానేవుంది. అన్నట్లు మరిచాను నిన్న మాకాలనీలో కవి సమ్మేళనం జరిగింది. మొత్తం పాతికమంది ప్రేక్షకులు వచ్చారుట అధ్యక్షులవారు వచ్చీరాగానే తననిపేరే పనులున్నాయని వెంటనే సభని ప్రారంభించమని సమావేశకర్తని తొందరచేశారుట ప్రేక్షకులు యింకా రాలేదని కార్యకర్తలు మొత్తుకుంటున్నా వినకుండా కవి సమ్మేళనంలో పాల్గొనేకవుల్ని స్టేజీమీదికి ఆహ్వానించారుట అధ్యక్షులవారు అప్పటివరకు కూర్చున్న పాతికమంది కవులు స్టేజీ ఎక్కారుట" అంటూ కిసుక్కునవ్వింది విశ్వల ఆ నవ్వుతో జతకలిపాడు కోనారావు

"మీరు కథలు బాగా చెప్తారు మీ పిల్లలకి మంచి కాలక్షేపం"

"అవునవును .... మంచి కాలక్షేపమే.... అయినా నాకా అదృష్టంలేదు"

"సారీ మీకు కష్టంకలిగిస్తే. తప్పుగా మాట్లాడితే క్షమించండి.... అయినా యిప్పుడు మీకు వయస్సేమీ మించిపోలేదు. త్వరలోనే బాబుని ఎత్తుకుంటారు"

"కొన్ని కొన్ని విషయాల్లో ఎవరి తప్పులూ వుండవు ఎవరి కర్మవారిది. మా ఆయనకి వ్యాపారమేలోకం డబ్బే పెళ్ళాం. పిల్లలు ... జీవితంతో రాజీపడి వొంటినిండా నగలు మోయాలి అంతే... అంతకన్నా నేనేం చెప్పలేను-"



### వస్తే

హోటల్లో టిఫిన్ చేస్తున్నాడు సుబ్బారావు. దోసెలో అగ్గిపుల్ల వచ్చింది. సర్వరును కేకేశాడు సీరియస్‌గా.

"చూడవోయ్! దోసెలో అగ్గిపుల్ల వచ్చింది...." అన్నాడు.

"సిగరెట్ వస్తే పిలవండి సార్.... తీసుకుంటాను...." అనేసి వెళ్ళిపోయాడు సర్వర్.

-ఉమాశంకరం (బెంగుళూరు)

"మీకోకథ చెప్పాలని పన్నెండున్నర దగ్గర నుంచి గడియారాన్ని, ఫోన్‌ని చూస్తూ కాలక్షేపం చేస్తున్నాను"

"వొంటిగంట అంటే పన్నెండున్నరకాదు వొకటిన్నరకాదు వొంటిగంట అంటే వొంటిగంటే విశ్వలఫోన్ చేసేవేళ శ్రీ కోనారావు వినేవేళ అవునా .... ఆగారేం .... చెప్పండి కథ ..."

"నేనీ రోజు చెయ్యి కాల్చుకున్నాను"

"శుభం. అడ్వర్‌టైజ్‌మెంట్ కథా"

"కాదు. చెప్పేది వినండి. నేనీరోజు వంట చేశాను నాకు వంటచేతకాదు వంటలు-పిండి వంటలు పుస్తకం దగ్గర పెట్టుకుని సొరకాయ మసాలా కూరచేశాను సొరకాయ ముక్కల్ని వుడకబెట్టి. వుడికిన తరువాత తొక్కు వొలిచి. బాండీలోనూనె పోసివేయించి. మసాలా దినుసులు వేయాలని పుస్తకంలోవుంది. అలానే చేశాను జావలా తయారయింది కూర"

"ఆ వంటకం ఎవరు రాశారండీ" అంటూ నవ్వసాగింది


"మా శ్రీమతే రాసింది ఆవిడ తప్పులేదు పుస్తకం చివరి పేజీల్లో అచ్చుతప్పుల పట్టిక వుంది. మొదట్లో నేను చూడలేదు దాంట్లో సొరకాయబదులు బంగాళాదుంప అని చదువుకోవాలనివుంది"

"వంటకాల పుస్తకాల్లోకూడా జోక్‌లు వున్నాయే" అదిసరే మీ పిల్లలకి వంటరాదా ?"

"పిల్లలుంటేగదా వంటరావడానికి ; చేయడానికి"

"సారీ మీ శ్రీమతిగారు వంటచేయరా ?"

అనారోగ్యం





ఖాళీ స్థలం

"మెన్స్ హాస్టల్‌కీ లేడీస్ హాస్టల్‌కీ మధ్య అంత ఖాళీ స్థలం వదిలేశా రేమిటి?" అడిగాడు పరాంకుశం. ఇంజనీర్ ఈశ్వర్రావుని

"ఏముంది. ఆ ఖాళీ స్థలంలో అనాథ శిశుశాలయం ప్లాన్ చేశాను" అన్నాడు ఇంజనీర్ ఈశ్వర్రావు

—ఎస్ ఎన్ ఆర్ (అనాసాగరం)

"ఆవిడకి నాతో మాట్లాడడానికే తీరిక దొరకదు. యిక వంటేంచేస్తుంది? ఎప్పుడు చూసినా స్త్రీ స్వాతంత్ర్యం ఆడది దోపిడికి గురిఅవుతున్నది ప్రపంచ స్త్రీలు ఏకం కండి ఈ ఉద్యమం మనది మనకోసం.... నిశ్చల గారూహాల్లో ఫోన్ పెట్టేశారా?" అంటూ పిట్టూగ్గాడు కోనారావు

* * *

"ఎస్ కోనారావు హెడ్‌క్లర్క్ ఎ బి సి. ఆఫీస్"

"ఏమిటండోయ్ ఈ రోజు కొత్తగా మాట్లాడుతున్నారు నేనేనండి నిశ్చలని"

"ఓ మీరా పదినిమిషాలక్రితం ఫోన్ మ్రోగగానే రిసీవర్ ఎత్తి 'హలో మిసెస్ నిశ్చలా' అన్నాను అంతే మా బాస్ చెవులు చిల్లులు పడేట్లు చివాట్లు పెట్టాడు ఆఫీసు ఫోన్ వుపయోగం గురించి లెక్చర్ యిచ్చాడు. చివరికి వెంకటరమణాలో మార్నింగ్ షో ఏ మాడుతూందో ఫోన్ చేసి తెలుసుకుని తనకి చెప్పమన్నాడు అందుకే నాజాగ్రత్తలో నేనున్నాను"

"అబ్బా ఎంతకథ చెప్పారండీ.... అయినా నా ఫోన్ కోసం ఎందుకండీ యింత ఆత్రం"

"మీరుసరిగ్గా వొంటిగంటకే ఎందుకు ఫోన్ చేస్తున్నారో చెప్తే నాకెందుకింత ఆత్రమో చెప్తాను"

"మీతో మాట్లాడుతూంటే నాకు చాలా రిలీఫ్‌గావుంటుంది. కాసేపుకాలక్షేపం లైఫ్‌లో యిదో థ్రిల్ అంతే"

"డిటో- అన్నాడు నిర్లిప్తంగా కోనారావు

"అన్నట్టుమరిచాను ... మీమాటలుఆఫీసులో ఎవరికీ వినబడవా?"

"యిది లంచ్‌టైంకదా అందరూ వెళ్ళిపోతారు మరి మీ విషయం"

"మావారు కంపెనీకి వెళ్తారు ఈ టైంలో మా పనివాళ్ళు యింటికి వెళ్తారు కాలుగాలిన పిల్లిలా ఎంతకాలం మా యింట్లో తిరుగుతాను చెప్పండి"

"మీరు నమ్ముతారో నమ్మరోగాని నేనీరోజు ప్రొద్దున్నే కోకిలకమ్మగా కూస్తూంటే నిద్ర లేచాను అప్పుడు మీరే గుర్తుకువచ్చారు. మృదుమధురమైన మీ కంఠస్వరం గుర్తుకు వచ్చింది"

"కోతలు కోయకండి ఏదైనా చెప్తే అతికేట్లుగా వుండాలి ఈ సిటీలో కాకులే అంతంత మాత్రంగా వున్నాయి అసలు కొన్ని కాలనీస్‌లో కాకులే కనబడటంలేదుట కాకులు లేనప్పుడు కోకిలలు ఎందుకుంటాయి?"

"అబ్బబ్బ మీతో ఏంమాట్లాడినా తంటానే" కాకికీ కోకిలకి సంబంధం ఏమిటి?

"మా యింటికిరండి చెప్తాను"

"నేనెంతకాలంనుంచో అనుకుంటున్నాను మీ యింటికి రావాలని"

"ఎందుకు?"

"మిమ్మల్ని చూడాలని వుంది"

"మీ కథ యదార్థం కాదుకదా! అయినా ఫరవాలేదు రండి నాకూ మిమ్మల్ని చూడాలని వుంది"

"రండి....రండి అంటూ ఇంటి ఎడ్రెస్ చెప్పకపోతే ఎలాగండి బాబూ! ఫోన్ నెంబర్ ఎన్నిసార్లు అడిగినా చెప్పలేదు"

"అయితే రాసుకోండి"

* * *

వినోద్‌నగర్ ప్లాట్ నెం 72 ముందు నిల్చుని లేటెస్ట్ మోడల్‌గా వున్న ఆ బంగళాని పరిశీలించసాగాడు కోనారావు 'పర్వతరావు' నేమ్ బోర్డుచూసి నిశ్చయంగా ఈ యిల్లు నిశ్చలదే అనుకుని గుర్ఖాకి సర్దిచెప్పి. మెయిన్ గేటు దాటి పూలమొక్కల్ని చూస్తూ పోర్టికోలోకి వచ్చి బజర్ నొక్కాడు.

తలుపు తెరిచిన నరరూప రాక్షసుణ్ణి చూడగానే భయంతో వొణికిపోయాడు కోనారావు నల్లగా, పొడుగ్గా వున్న పర్వతరావు పళ్ళు మాత్రం పచ్చగా వున్నాయి కళ్ళు ఎరుపు. జుట్టు తెలుపు. ఖరీదయిన దుస్తులు ఎనిమిది వేళ్ళకి ఉంగరాలు.

"ఎవరు కావాలి." గర్జించినట్లు ప్రశ్నించాడు

"నిశ్చలగారు కావాలి"

"ఎందుకు?" ఆ గద్దింపుకి కోనారావుకి నోట మాట రాలేదు

"నా పేరు కోనారావు"

"అయితే!"


"నా గురించి మీకు తెలిసే వుంటుంది. నేను కథలు రాస్తూ వుంటాను నా కథ మీరు చదివారూ"


"కథలు చెప్పకు. విషయంలోకి రా! నిశ్చలతో నీకేం పని?"

"వారు రోజూ నాకు ఫోన్ చేస్తూ వుంటారు. ఈరోజు రమ్మన్నారు నిశ్చలగారు లేరా?"

"నిశ్చలా!" అంటూ ఉరిమాడు పర్వతరావు

"అవన్నీ కట్టుకథలు. నేనెప్పుడూ ఫోన్ చేయలేదు నాకేం తెలీదు. ఇదో రకం మోసం అంతే .. అంతే.... నాకేం తెలీదు" మృదు






మధురంగా ఆమె కంఠం వొణికింది.

డోర్ కర్టెన్ వెనక మెరుపులా నిశ్చల. గాలిలో చిగురుటాకులా నిశ్చల. నల్లని మబ్బు వెనకాల చందమామలా నిశ్చల.

కోనారావు వొంచిన తల ఎత్తకుండా మౌనంగా వెనక్కి తిరిగాడు.

* * *

మధ్యాహ్నం ఒంటిగంటకి ఫోన్ మ్రోగుతూనే వుంది కోనారావు ఫోన్ ఎత్తకూడదనుకుంటూనే రిసీవర్ చేతిలోకి తీసుకున్నాడు.

"సారీ సార్! మీకు జరిగిన అవమానానికి నేను జీవితాంతం బాధపడుతూనే వుంటాను. అయినా అదేంటండీ అంత తొందరపడ్డారు. మీ కథలో మీరేం రాశారు? వివాహితులై ఉద్యోగాలు చేస్తున్న అతనూ ఆమె తరచు బస్ స్టాప్‌లో కలుసుకునేవారు. ఇద్దరూ ఆకర్షితులై స్నేహితులైనారు. ఒకసారి కావాలని అతను ఆమె ఇంటికి వస్తాడు ఆమె భర్తకి. తానో నాటక సమాజం పెడుతున్నట్లు చందాకోసం వచ్చినట్లు చెబుతూ, ఆమెని చూసి. హలో మీ యిల్లు ఇదేనా? మీరు ఫలానా డిపార్టుమెంట్‌లో పని చేస్తున్నారు కదూ!' అంటూ అప్పటికప్పుడు పరిచయమైనట్లు ప్రవర్తిస్తాడు అతను. ఆ దంపతులకి అతను ఆప్తమిత్రుడవుతాడు నేటి యాంత్రిక యుగంలో స్త్రీ పురుషులమధ్య స్నేహం అనివార్యం

మీ ఆవిడ ఫోన్ చేసిందికాబట్టి నేనొచ్చానని మీరంత అమాయకంగా అంటారని నేను కలలో గూడా అనుకోలేదు లౌక్యంగా ప్రవర్తిస్తారనీ. సమయస్ఫూర్తిగా వ్యవహరిస్తారనీ, మాటలతో మభ్య పెట్టి మాకు మంచి స్నేహితులవుతారనుకున్నాను.

నిన్నటి పరిస్థితుల్లో నాలాంటి సగటు స్త్రీ అబద్ధం ఆడక తప్పదు కావాలని పచ్చని కాపురంలో కలతలు ఎవరు తెచ్చుకుంటారు మనిషి చూడడానికి భయంకరంగా వున్నా మా వారు చాలామంచి వారు. కొంచం డబ్బు యావ ఎక్కువ అంతే, లోపాలూ, బలహీనతలు లేని మనసులంటూ వుండవుకదా. సర్దుకుపోవాలి నేను త్వరలోనే బాబునో. పాపనో ఎత్తుకుంటాను. నాకు బోలెడంత కాలక్షేపం. యిక వుంటాను రేపు ఫోన్ చేయను. థాంక్యూ...." అంటూ ఫోన్ పెట్టేసింది. భావకుడు కోనారావు చేతిలో రిసీవర్ యింకా వుంది.